


# కేరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 204 | ఆదివారం 27 జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## చచ్చేవరకు సీఎంగా ఉండాలనే పిచ్చి భ్రమలో కేసీఆర్..

### కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టి కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తారని పగటి కలలు కంటూ కేటీఆర్ ఏకపాత్రాభినయం చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. 200 మంది చెంచాలను వెంటబెట్టుకుని డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు.

## చాట్‌జీపీటీ సంభాషణలు అనుకున్నంత సేఫ్ కాదు

### : సీఈవో శ్యామ్ ఆల్ట్‌మ్యాన్



**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** చాట్‌జీపీటీలో ప్రైవసీపై ఓపెన్ ఏఐ సీఈవో శ్యామ్ ఆల్ట్‌మ్యాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్లు, లాయర్లు, థెరపిస్టుల వంటి వారి వద్ద ప్రజలు సంభాషణ గోప్యంగా ఉంటుందని, కానీ ఆ రూల్స్ చాట్‌జీపీటీకి వర్తించవని ఆయన స్పష్టంచేశారు. అందుకొని తాము ఈ డేటాను ఎక్కడపడితే అక్కడ ప్రచురించకపోయినా.. ఏదైనా కోర్టు కేసుల వంటి ఘటనల్లో ఆదేశాలు అందితే సదరు యూజర్ చాట్ హిస్టరీ మొత్తాన్ని కోర్టుకు అందజేయాల్సి ఉంటుందని వివరించారు.

- తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్న సీఎం రేవంత్, ఎంపీ రమేశ్
- పోలీసులు ప్రజల బదులు ప్రభుత్వానికి సేవలు
- రేవంత్ కు బానిసలుగా పనిచేస్తున్న పోలీసుల పేర్లు రాసిపెట్టుకోండి
- కేసీఆర్ వస్తే వడ్డీతో లెక్కలు: బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాకా పోరాటం కొనసాగుతుందన్న కేటీఆర్
- ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ డబుల్ స్టాండర్డ్ – కేటీఆర్



# బిఆర్ఎస్ ఏ పార్టీలోనూ విలీనం కాదు

**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ ప్రజల కోసం పుట్టి, పోరాడిన భారాస రాష్ట్ర సమితి ఇప్పుడే కాదు.. ఎప్పటికీ ఏ ఇతర పార్టీలో విలీనమయ్యే ప్రసక్తే లేదని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఆ విషయం తెలంగాణ ప్రజలకు కూడా తెలుసన్నారు. ఇరకాటంలో పడిన ప్రతిసారీ కాంగ్రెస్, భాజపా నేతలు ఈ పనికిరాని చెత్త అంశాన్ని తెరమీదకు తీసుకొచ్చి, రాష్ట్ర ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆక్షేపించారు.

ఎంపీ సి.ఎం. రమేశ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి వస్తే.. హెచ్‌సీయూ రూ.10 వేల కోట్ల కుంభకోణంపైనా, రూ.1660 కోట్ల రోడ్ కాంట్రాక్ట్ స్కామ్ పైనా కలిసి చర్చిద్దామని సవాల్ విసిరారు. సి.ఎం. రమేశ్ చేసిన ఆరోపణలపై ఆయన స్పందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కుమ్మక్కు రాజకీయం తెలంగాణలో జరుగుతోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ సి.ఎం. రమేశ్‌ల బాగోతాన్ని తాను బయట పెట్టడంతో ఏం చేయాలో తోచక ఇద్దరూ సతమతమవుతున్నారని వ్యాఖ్యానించారు.

తెలంగాణ పోలీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

### చంద్రబాబు అజెండానే రేవంత్ అమలు చేస్తున్నారు: కేటీఆర్

**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** బనకచర్ల విషయంలో చంద్రబాబు అజెండానే రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పనులన్నీ చంద్రబాబు కోవర్టులే చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా చెప్పారని అన్నారు. చంద్రబాబుకు పెద్ద కోవర్టే సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. అందుకే గోదావరి నీళ్లను వాళ్లకు అప్పజెప్పే విషయంలో రేవంత్ రెడ్డి క్లారిటీతో ఉన్నారని విమర్శించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి మోడీ కలిసి కేసీఆర్ అస్తిత్వాన్ని రాష్ట్రంలో లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.

## బూట్లతో కొట్టుకున్న సీఎం, డిప్యూటీ సీఎం వర్గపు అధికారులు



**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** ముఖ్యమంత్రి మార్పు ఉండబోతుదంటూ గతకొన్ని రోజులుగా కర్ణాటక లో వార్తలు హల్‌చల్ చేస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల మైసూరులో జరిగిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో డీకే శివకుమార్ పేరు ప్రస్తావించడంతో సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. వేదికపై లేని వారి పేరు ఎందుకు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. దీంతో మరోసారి సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య సీఎం పదవి కోసం జరుగుతున్న పోటీ మరోసారి బహిర్గతమైంది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టుల మృతి

**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలి నుంచి భారీగా ఆయుధాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలో మావోయిస్టుల ఉనికికి సంబంధించి సమాచారం అందగా భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.



## సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారు: హరీశ్‌రావు

- తెలంగాణపై కుట్రలు చేస్తుంది మూడు పార్టీలే
- జై తెలంగాణ అనని వ్యక్తి నేడు జై డిల్లీ అంటున్నాడెందుకు?
- తెలంగాణ చరిత్రను చెరిపేస్తున్న కుట్రలు జరుగుతున్నాయి
- కేసీఆర్ విజనరీ నాయకుడు
- నీళ్లు ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు వెళ్తున్నాయంటే... తెలంగాణ ద్రోహమే: హరీశ్ రావు



**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌ను తలుచుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం ఉండదని మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్ చేశారు. శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ఏనాడు జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్ రెడి.. నేడు జై డిల్లీ, జై సోనియా, జై మోదీ అంటున్నాడని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయింది కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డేనని ఫైర్ అయ్యారు. ప్రజలు తిరగబడితే జిరాక్స్ కాపీ స్పీకర్‌కు ఇచ్చిన వ్యక్తి ఇదే రేవంత్ కాదా అని సెటైర్లు వేశారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు రఘునందన్ రావు సవాల్



**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆయన బహిరంగ సవాల్ విసిరారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రఘునందన్ రావు ధ్వజమెత్తారు.

"నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీలకు ఏం చేసిందో నేను చెబుతా. మరి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో పీసీసీ చీఫ్, విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా?" అని రఘునందన్ రావు సవాల్ విసిరారు. తాను గణాంకాలతో చర్చకు వస్తానని, ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని స్పష్టం చేశారు.

## చేనేత రంగంలో తెలంగాణది ప్రత్యేక స్థానం: మంత్రి తుమ్మల

**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** మహిళాశక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదేశించారు.



## తెలంగాణ దేశానికి ఆదర్శం



- ఉస్మానియా యూనివర్సిటీ వార్షికోత్సవంలో భావ ప్రకటన స్వేచ్ఛపై భట్టి విక్రమార్క స్పష్టీకరణ
- విద్య-వైద్యం పైనా పూర్తి దృష్టి
- దేశంలోనే తొలిసారి సమగ్ర కులగణన చేపట్టిన తెలంగాణ
- తెలంగాణ యువతకు నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాల కల్పనపై భట్టి విక్రమార్క హామీ

## నాయకులుగా ఎదగాలి అనుకునేవారి వెంట 'జాగృతి'..



**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని అన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. "ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లేవాడే నాయకుడవుతాడు

## సిద్ధాంతపరమైన రాజకీయాలే ప్రజాస్వామ్య రక్షణకు మార్గం

- ధన ప్రభావంతో ప్రజాస్వామిక విలువలు పతనమవుతున్నాయని ఆందోళన
- 'స్విగ్గీ పాలిటిక్స్' ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం
- జైపాల్ రెడ్డి రాజకీయ జీవితం అందరికీ ఆదర్శం
- పదవులకోసం కాదు, సిద్ధాంతాల కోసమే పనిచేశారు జైపాల్ రెడ్డి

: సీఎం రేవంత్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** దేశ రాజకీయాల్లో ధన ప్రభావం పెరిగి ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ధన ప్రభావం తగ్గి విలువలతో కూడిన సిద్ధాంతపరమైన రాజకీయాలు ఉండాలని చెప్పారు. ఈనాడు సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని అన్నారు.

కెరటం న్యూస్
ఆదివారం 27 జులై 2025

# తెలంగాణ దేశానికి ఆదర్శం: మల్లు భట్టి విక్రమార్క

**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** చారిత్రాత్మకమైన చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మన రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఆలోచనలు ఏమైనా, భావజలాలు ఏమైనా స్వేచ్ఛగా వ్యక్తం చేయాలని, అన్ని హక్కుల్లో భావ ప్రకటన స్వేచ్ఛ చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వార్షికోత్సవాన్ని ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. యుద్ధం చేసి సాధించుకున్న తెలంగాణలో పది సంవత్సరాల కాలంలో అనేక రకాలుగా అనుభవించాల్సిన స్వేచ్ఛ జీవితాన్ని కోల్పోయామని తెలిపారు మల్లు భట్టి విక్రమార్క.

అలాగే పీపుల్స్ మార్చ్ సందర్భంగా ప్రజల సమస్యలను విన్నామని, కళ్లారా చూశామని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితులు మారాలని ప్రజా ప్రభుత్వంగా కలిసి ముందుకు వెళ్లాలని అనుకున్నామని, అది ఇప్పుడు తమ ప్రభుత్వంలో సాధించామని నొక్కిచెప్పారు. ఉన్నత విద్యను స్కిల్ బేస్డ్ నాలెడ్జ్ సెంటర్‌గా ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను తయారు చేసే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీనీ ఏర్పాటు చేశామని, అడ్వాన్స్ ట్రైనింగ్ సంస్థల ద్వారా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి యువతను ఉద్యోగులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విశ్వ విద్యాలయాల్లో అధ్యాపకుల నియామకం చేయబోతున్నామని చెప్పారు. ప్రతి బిడ్డకు ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ భాషగా ఉన్న ఇంగ్లీష్ భాషలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు మల్లు భట్టి విక్రమార్క.

దేశంలో మొదటిసారిగా, సమగ్రంగా కులగణన చేపట్టామని, దేశానికి ఆదర్శంగా నిలిచామని మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. పేదల బతుకులు మారాలంటే విద్యను నిర్లక్ష్యం చేయొద్దని, బాగా చదివి తెలంగాణ, దేశ అభివృద్ధిలో భాగం అవ్వాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు అంశాలపై దృష్టిని కేంద్రీకరించిందని... ఒకటి విద్య, రెండు వైద్యం. రాష్ట్రంలో 104 యంగ్ ఇండియా స్పోర్ట్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. వీటి వల్ల తెలంగాణ ముఖ చిత్రం మారుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే దేశానికి ఒక ఉన్నత ప్రధానమంత్రి అందించిన ఘనత ఈ విశ్వవిద్యాలయనిదని ఉద్ఘాటించారు. పబ్లిక్ యూనివర్సిటీల్లోని అన్ని బకాయిలను చెల్లిస్తున్నామని ప్రకటించారు. ఆడిటోరియం నిర్మాణం కోసం అవసరమైన చర్యలపై తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ చేసిన అంత్యాక్షరి కార్యక్రమం విద్యార్థులను ఉర్రూతలూగించాయి.

# చాట్‌జీపీటీ సంభాషణలు అనుకున్నంత సేఫ్ కాదు: సీఈవో శ్యామ్ ఆల్ట్‌మ్యాన్

మొదటి పేజీ తరువాయి

చాట్‌జీపీటీతో తమ వ్యక్తిగత విషయాలను, సమస్యలను చాలా మంది యువత పంచుకుంటున్నారు. అయితే ఇవన్నీ పూర్తిగా గోప్యంగా ఉండటం కుదరదు. కోర్టులు ఆదేశిస్తే ఈ వివరాలన్నీ ఇవ్వాల్సి ఉంటుంది. ఏఐ రంగంలో ఇంకా అంత గోప్యత లేదు' అని ఆల్ట్‌మ్యాన్ చెప్పారు. కోర్టు కేసుల సమయంలో ఇది యూజర్ల ప్రైవసీకి ఇబ్బందికి కలిగించే అవకాశం ఉందన్నారు.



మరో సమస్య..

వాట్సాప్ వంటి యాప్స్‌లో మనం పంపించే మెసేజిలను సదరు కంపెనీ కూడా నేరుగా చూడలేదు. ఎందుకంటే ఈ మెసేజ్‌లు ఎన్‌క్రిప్ట్ అయ్యి ఉంటాయి. కానీ చాట్‌జీపీటీలో అలా కాదు. ఏఐతో యూజర్ల సంభాషణను ఓపెన్‌ఏఐ ఉద్యోగులు కూడా చదవొచ్చు. ఏఐ ఇచ్చే సమాధానాలను మరింత మెరుగు పరిచేందుకు, అలాగే తమ టూల్‌ను ఎవరైనా తప్పుడు పనులకు ఉపయోగిస్తున్నారా? అని గమనించేందుకు ఇలా చేస్తారట.

ఇలాంటి సమస్యలనే ఎత్తి చూపుతూ చాట్‌జీపీటీలో ప్రజలు చేసే సంభాషణలు మొత్తాన్ని ఆ కంపెనీ స్టోర్ చేయాలని, డిలీట్ చేసిన సంభాషణలను కూడా దాచి ఉంచాలని, అవసరమైతే వాటిని కోర్టుల్లో సబ్‌మిట్ చేయాలని 'ది న్యూయార్క్ టైం' అనే పత్రిక కేసు వేసింది. దీన్ని తాము అప్పీల్ చేస్తామని చెప్పిన ఓపెన్ ఏఐ.. చాట్‌జీపీటీలో డిలీట్ చేసిన సంభాషణలను తాము కూడా 30 రోజుల్లో పూర్తిగా డిలీట్ చేసేస్తామని, ఏదైనా సందర్భాల్లో కోర్టుల ఆదేశాలు ఉంటేనే వాటిని స్టోర్ చేస్తామని ఆల్ట్‌మ్యాన్ వివరించారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారు: హరీశ్‌రావు

**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌ను తలుచుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం ఉండదని మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్ చేశారు. శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ఏనాడు జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్ రెడి.. నేడు జై ఢిల్లీ, జై సోనియా, జై మోదీ అంటున్నాడని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయింది కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డేనని ఫైర్ అయ్యారు. ప్రజలు తిరగబడితే జిరాక్స్ కాపీ స్పీకర్‌కు ఇచ్చిన వ్యక్తి ఇదే రేవంత్ కాదా.. సెటైర్లు వేశారుజ ఉద్యమకారులపై తుపాకీ పెట్టి రైఫిల్ రెడ్డిగా ఆయన మిగిలిపోయారని ధ్వజమెత్తారు. తెలంగాణ ద్రోహుల చరిత్ర రాస్తే చంద్రబాబు పేరు మొదలు ఆ తర్వాత రేవంత్ పేరు వస్తుందని హరీశ్ రావు అన్నారు.



సింహాలు చరిత్ర చెప్పనంత కాలం.. వేటగాడు చెప్పిందే కథ అన్నట్లుగా కాంగ్రెస్ నాయకుల తీరు ఉందని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ పోరాటం, ఉద్యమం చరిత్రగా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. లేని పక్షంలో మన అస్తిత్వంపైనే దెబ్బ పడుతుందని తెలిపారు. అన్ని విషయాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే.. పుస్తకాల్లో కేసీఆర్ పేరు తొలగించారని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి బతుకమ్మను తొలగించారని గుర్తు చేశారు. ఏనాడు అంబేద్కర్ విగ్రహానికి దండ వేయని చరిత్ర రేవంత్ రెడ్డిదని అరోపించారు. తెలంగాణ పోరాటం, ఉద్యమం చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం కనుమరుగు చేసే కుట్ర చేస్తోందని అన్నారు. ప్రపంచంలో ఏ పోరాటం అయినా యువతతోనే ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. 1969 ఉద్యమం, మలి దశ, కేసీఆర్ నాయకత్వంలో జరిగిన పోరాటంలో యువత పాత్రే అత్యంత కీలకమని అన్నారు. రాజకీయాల్లో ఎంతో మంది యువకులను కేసీఆర్ రాజకీయాల్లో తీసుకొచ్చారని.. యువత నుండే నాయకత్వం పుడుతుందని హరీశ్ రావు తెలిపారు.

కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం పట్ల ఓ విజనరీ ఉన్న నాయకుడని హరీశ్ రావు అన్నారు. రాజకీయ కక్ష సాధింపు తనకు వద్దు, తెలంగాణ ప్రగతే తనకు ముద్దు అని చెప్పిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలనే ఉద్యమ ట్యాగ్ లైన్‌తో గోదావరి, కృష్ణా జలాలను బీడు భూములకు మళ్లించిన అపర భగీరథుడు తమ అధినేత అని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.62 లక్షల బడ్జెట్ మూడు లక్షల దాకా తెచ్చామని, 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు దక్కేలా రాష్ట్రపతి ఉత్తర్వులను సాధించామని అన్నారు. కానీ, ప్రస్తుతం నీళ్లు ఆంధ్రాకు, నిధులు రాహుల్ గాంధీకి వెళు _న్నాయని కామెంట్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ కలిసి తెలంగాణపై కుట్రలు చేస్తున్నాయని.. నీటి దోపిడీపై ఆ కుట్రలను బద్దలు కొట్టాలని హరీశ్ రావు అన్నారు.

# సిద్ధాంతపరమైన రాజకీయాలే ప్రజాస్వామ్య రక్షణకు మార్గం - సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ICFAI సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి పేరిట నెలకొల్పిన స్మారక అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదుగా ప్రముఖ రచయిత మోహన్ గురుస్వామికి అందించారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "జైపాల్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా, శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా... వివిధ హోదాల్లో ప్రాతినిధ్యం వహించి సుదీర్ఘంగా సిద్ధాంతపరమైన రాజకీయాలు చేశారు. 1984 లో పార్లమెంట్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి 35 ఏళ్లు వెనుదిరిగి చూడకుండా దేశ రాజకీయాల్లో రాణించారు. 1969 లో రాజకీయాల్లో అడుగుపెట్టి 50 సంవత్సరాలు 2019 చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. పెట్రోలియం శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తీసుకున్న కీలక నిర్ణయాలతో పాటు సమాచార శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రసార భారత చట్టాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్ష గళాన్ని వినిపించే విధంగా ఒక బలమైన చట్టాన్ని తీసుకొచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు, పత్రికలకు కీలకమైన పాత్ర పోషించే అవకాశం కల్పించారు.

తెలంగాణ నుంచి దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి బలమైన ముద్ర వేశారు. జైపాల్ రెడ్డికి రాజకీయ ప్రత్యర్థులే గానీ శత్రువులు ఎవరూ లేరు. సిద్ధాంతపరమైన రాజకీయాలే తప్ప వారు ఏనాడూ పదవులను ఆశించలేదు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును అందుకుని ఈ ప్రాంతానికే గౌరవం తీసుకొచ్చారు. తెలంగాణ నుంచి గొప్పగా రాణించిన స్వర్గీయ పీవీ నరసింహారావు గారు, తర్వాత జైపాల్ రెడ్డి చట్ట సభల్లో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్ర విస్మరించలేనిది. వారు లేకపోతే తెలంగాణ వచ్చి ఉండేది కాదు. వారి సమయస్ఫూర్తి, అనుభవం, ఉభయ సభల్లో బిల్లును ఆమోదింప జేయడంలో అత్యంత కీలక పాత్ర పోషించారు. రాజ్యసభలో సవరణలు ప్రతిపాదించినప్పుడు గాని, కేంద్ర కేబినేట్‌లో గాని జైపాల్ రెడ్డి చూపించిన చొరవ మరువలేనిది.

సిద్ధాంతపరమైన రాజకీయాలను నమ్మేవారు, పాటించేవారు, సిద్ధాంతాల కోసమే పనిచేసే వాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారు. ఇది దేశానికి, ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకరం. దేశం వేగంగా ప్రమాదం వైపు పయనిస్తుంది. ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్‌మెంట్లు, పొలిటికల్ మేనేజర్స్ ఎక్కువయ్యారు. కార్యకర్తలు పోయి వాలంటీర్స్ వచ్చారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం. యూనివర్సిటీల్లో సిద్ధాంతపరమైన విద్యార్థి రాజకీయాలు రావలసిన అవసరం ఉంది. దేశ రాజకీయాల్లో ధన ప్రభావం తగ్గాలి. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన భిన్నాభిప్రాయాలు ఉండే రాజకీయాలు ప్రజాస్వామిక విలువలను కాపాడుతాయి.

రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, జైపాల్ రెడ్డి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలి. వారి స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తాం..." అని అన్నారు. జైపాల్ రెడ్డి పేరిట క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ నెలకొల్పిన అవార్డు గ్రహీతలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు.

# బూట్లతో కొట్టుకున్న సీఎం, డిప్యూటీ సీఎం వర్గపు అధికారులు

మొదటి పేజీ తరువాయి

ఇది మరువక ముందే.. మరో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో సీఎం సిద్ధరామయ్య పేషీలోని ప్రత్యేక అధికారి, అసిస్టెంట్ రెసిడెంట్ కమిషనర్ సి.మోహన్ కుమార్, తనపై బూటుతో దాడి చేశాడని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేషీలోని ప్రత్యేక అధికారి హెచ్.ఆంజనేయ ఫిర్యాదు చేశారు. బూట్లతో కొట్టుకున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఇప్పటికే రెసిడెంట్ కమిషనర్ జమీర్ కూడా నిర్ధారించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టుల మృతి

మొదటి పేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలి నుంచి భారీగా ఆయుధాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి.



బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలో మావోయిస్టుల ఉనికికి సంబంధించి సమాచారం అందగా భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాలకు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాలకు ముందే ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.

# చచ్చేవరకు సీఎంగా ఉండాలనే పిచ్చి భ్రమలో కేసీఆర్.. చామల సంచలన వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టి కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తారని పగటి కలలు కంటూ కేటీఆర్ ఏకపాత్రాభినయం చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. 200 మంది చెంచాలను వెంటబెట్టుకుని డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన చామల.. బీఆర్ఎస్ కు అధికారం దూరమై కేవలం ఏడాదిన్నరే అయిందన్నారు. రేవంత్ రెడ్డి పాలన విషయంలో ప్రజల మనసుల్లో విషబీజాలు నాటేందుకు బీఆర్ఎస్ నేతలు రోజుకో నాటకానికి తెర లేపుతూ విఫలం అవుతున్నారని దయ్యబట్టారు. రేవంత్ రెడ్డిపై చేస్తున్న వ్యతిరేక ప్రచారం విఫలం అవడాన్ని కేసీఆర్ కుటుంబం తట్టుకోలేక పోతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ఏమీ జరగడం లేదని మేమొచ్చాక ఏదో చేస్తామని అంటున్న కేసీఆర్ ఈ పదేళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ చచ్చిపోయే వరకు సీఎంగా ఉండాలని పిచ్చి భ్రమలో ఉండి, పదవి పోయే వరకు ఫార్మ్ హౌస్‌లో పడ్డారన్నారు. 2014, 2018 బీఆర్ఎస్ మేనిఫెస్టోలు దగ్గర పెడితే 70కి పైగా హామీలు నెరవేర్చలేదని శనివారం గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా సంక్షేమం కనిపిస్తోందన్నారు.కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాపింగ్ కేటీఆర్ తప్ప ఇంకెవరూ చేయలేదని చామల ఆరోపించారు. మొన్నటి వరకు మా పార్టీలోనే ఉన్నవాడు ఇప్పుడు మీ పార్టీలో చేరి ఓవర్ ఫర్మార్మెన్స్ చేస్తున్నాడని పాడి కౌశిక్ రెడ్డిని ఉద్దేశించి దుయ్యబట్టారు. ఓట్లేయకపోతే నేను చస్తానని బెదిరించి ఓట్లు వేయించుకున్న దరిద్రుడు రేవంత్ రెడ్డి గురించి మాట్లాడి ఫేమస్ కావాలని ప్రయత్నిస్తున్నాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని తిట్టడం ద్వారా బీఆర్ఎస్ నేతలు ఫేమస్ కావాలని చూస్తున్నారని మండిపడ్డారు.



# చేనేత రంగంలో తెలంగాణది ప్రత్యేక స్థానం : మంత్రి తుమ్మల



**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** మహిళాశక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదేశించారు. చేనేత, జౌళిశాఖ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేనేత రంగంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందన్న తుమ్మల.. రాష్ట్రానికి చెందిన వివిధ రకాల చేనేత వస్త్రాలను జాతీయ చేనేత దినోత్సవం రోజు ఏర్పాటు చేసే ప్రదర్శనలో ఆయా సంఘాల ద్వారా ప్రదర్శించాలని సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యతతో వస్త్రాలను ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేనేత రుణ మాఫీ పథకం లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేసి.. ఖాతాల్లో నిధులు జమచేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. నేతన్న పొదుపు, భరోసా పథకాలను పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు.

# బిఆర్ఎస్ ఏ పార్టీలోనూ విలీనం కాదు

మొదటి పేజీ తరువాయి

శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఎవరూ సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని ఆరోపించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా? అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అంటూ ఘాటుగా విమర్శలు గుప్పించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టు బానిసలుగా పనిచేస్తున్నారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు కేటీఆర్. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు మాజీ మంత్రి కేటీఆర్.

తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరు ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని గుర్తు చేశారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

# చంద్రబాబు అజెండానే రేవంత్ అమలు చేస్తున్నారు: కేటీఆర్

**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** బనకచర్ల విషయంలో చంద్రబాబు అజెండానే రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పనులన్నీ చంద్రబాబు కోవర్టులే చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా చెప్పారని అన్నారు. చంద్రబాబుకు పెద్ద కోవర్టే సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. అందుకే గోదావరి నీళ్లను వాళ్లకు అప్పజెప్పే విషయంలో రేవంత్ రెడ్డి క్లారిటీతో ఉన్నారని విమర్శించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి మోడీ కలిసి కేసీఆర్ అస్తిత్వాన్ని రాష్ట్రంలో లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.

ఇది అర్థం చేసుకోవాలని లేదంటే తెలంగాణ నష్టపోతుందని అన్నారు. బనకచర్ల విషయంలో 3వేల టీఎంసీల నీళ్లు పోతున్నాయని దీనిపై కేంద్రంలో ఉన్న బీజేపీ స్పందించాలన్నారు. గోదావరి నికర జలాల్లో 950 టీఎంసీలు, మిగులు జలాల్లో 1950 టీఎంసీలు తెలంగాణకు ఇస్తామని స్పష్టం చేయాలన్నారు. కానీ ఏ పర్మిషన్ లేకుండా ప్రాజెక్టు కడతామని చంద్రబాబు రేవంత్ మాట్లాడుకుని తెలంగాణ ప్రజల గొంతుకోస్తున్నారన్నారు.

# నాయకులుగా ఎదగాలి అనుకునేవారి వెంట 'జాగృతి'..

**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని అన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. "ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడు.

సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యేగానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది.

తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదు" అని కవిత అన్నారు.

# పార్టీలకతీతంగా అర్హులందరికీ రేషన్‌కార్డులు : పొన్నం



**న్యూస్ డెస్క్, 26 జూలై (కెరటం న్యూస్):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అనంతరం పొన్నం మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి మహిళా సంఘం నుంచి రూ.లక్ష రుణం ఇస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో ప్లాస్టిక్ వాడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలి

### ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య




**ఖమ్మం టౌన్, 26 జూలై (కెరటం న్యూస్):** మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం నాడు కృషిభవన్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా ముఖ్య కార్తల సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెచ్చిన చట్టం తో భవిష్యత్ లో పెన్షనర్ల భద్రతకు పెనుప్రమాదం పొంచి ఉందని,పెన్షనర్ల హక్కులు కాలరాస్తుందని, కనుక పెన్షనర్లు అప్రమత్తం గా ఉండాలని కోరారు. నగదు రహిత ఆరోగ్య పథకం తక్షణం అమలుచేయాలని, బకాయిపడ్డ డి. ఆర్. సత్వరం నగదు పూర్వకంగా చెల్లించాలని, ప్రత్యేకోపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేసి పెన్షనుకు పరిగణించాలని, సీనియర్ సిటిజన్లు అయిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలసత్వర పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. వయోవృద్ధులైన పెన్షనర్లకు దూరాభారంగా, అసౌకర్యంగాఉన్న ఖమ్మం సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణానికి మార్చాలని, వెల్నెస్ సెంటర్ కు అన్ని హంగులతో కూడిన నూతనభవనం నిర్మించాలని జిల్లా శాఖ కోరుతున్నట్లు ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ తెలిపారు. పెన్షనర్ల సమస్యల సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎస్జిపిఏటి ని బలోపేతం చేసుకోవాలని వ్యవసాయశాఖ విశ్రాంత ఏడి కోటేశ్వరరావు, విశ్రాంత మండలవిద్యాధికారి దుగ్గినేని శ్రీనివాసరావు లు కోరారు. సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కరాచారి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, శరత్ బాబు, వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, ప్రసాదరావు, రామనాథం, గుర్రాలశ్రీనివాసరావు, ప్రకాష్, కామారపుశ్రీనివాసరావు,మధుకర్ రెడ్డి, లక్ష్మయ్య, కంచుమర్తిపుల్లయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలన దేశానికి ప్రమాదకరం

### సీపీఐ ఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం



**ఖమ్మం బ్యూరో, 26 జూలై (కెరటం న్యూస్):** మోదీ పాలన దేశానికి ప్రమాదకరమని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం నగరంలోని సుందరయ్య భవన్ నందు జరిగిన ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల పాలనలో ఆర్థిక రంగంలో సంస్కరణలను వేగవంతం చేశారని, ముఖ్యంగా రైల్వే, రక్షణ, విద్య, వైద్య, బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారని చెప్పారు. కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను ప్రభుత్వం కాలరాసిందన్నారు. బీజేపీ మతతత్వాన్ని కార్పొరేట్ శక్తులు కూడా సమర్థిస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. మైనారిటీల పై బీజేపీ దాడి చేస్తుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మైనా తెలిపిన దాడులు చేస్తూ, పౌరసత్వం నిరూపించుకోవాలని చెప్తున్నారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ చూస్తున్నదన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావాలని చూస్తుందని,,, మనవాద సిద్ధాంతాలు అమలు చేస్తారన్నారు. వారి సిద్ధాంతం ప్రకారం దేశంలో ఇతర మతాలను రెండవ తరగతి పౌరులుగా గుర్తిస్తున్నారని అన్నారు. వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్త కులగణనను వ్యతిరేకిస్తుంది. కానీ కులగణనకు, రిజర్వేషన్లకు అనుకూలంగా రాష్ట్రంలో బిజెపి నాయకులు మాట్లాడుతున్నారు. బిజెపి మంత్రులు ద్వంద్వ వైఖరితో మాట్లాడుతుండతున్నారన్నారు. దేశంలో ప్రభుత్వ రంగాలను పూర్తిగా అంబానీ, అదానీ లకు తాకట్టు పెడుతున్నారు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ విష్ణువర్ధన్, బండా రమేష్, ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, దొంగల తిరుపతిరావు, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, నాగుల మీరా, బత్తిని ఉపేందర్, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్, పత్తిపకా నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు.




# బీసీ హక్కులపై కాంగ్రెస్ కపట ప్రేమ

**సర్వేలతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్**
**బీసీ వర్గీకరణలో నకిలీ గణాంకాలు**
**బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు**
**బిజెపి రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**



**ఖమ్మం బ్యూరో, 26 జూలై (కెరటం న్యూస్):** బీసీ వర్గాల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపుతున్న ప్రేమ కేవలం సవతి ప్రేమ మాత్రమేనని, అది కపటంతో నిండిన మోసం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తీవ్ర విమర్శలు చేశారు. శనివారం ఖమ్మం జిల్లా పర్యటలో భాగంగా ఖమ్మంలో హర్షా హెూటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై దుయ్యబట్టారు. బీసీల హక్కులను తాకట్టు పెట్టి రాజకీయ లబ్ధి కోసం ప్రయోగాలు చేస్తున్న ఆలోచన అంతర్వాహినిగా సాగుతోందని ఆయన అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సకల జనుల సర్వేలో బీసీ జనాభా దాదాపు 55 శాతంగా ఉన్నట్టు నివేదికలు వచ్చాయని గుర్తుచేశారు. అదే తరహాలో ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వేలో బీసీ జనాభా తక్కువగా ఎలా నమోదవుతుందో చెప్పాలంటూ ప్రశ్నించారు. సర్వేలు నిర్వహించే యంత్రాంగం ఒకటే కాగా గణాంకాలు ఎలా మారతాయో వివరించాలని డిమాండ్ చేశారు. ఇది బీసీలను రాజకీయంగా అణచివేయాలన్న కుట్రలో భాగమని ఆయన ఆరోపించారు. 42శాతం రిజర్వేషన్లతో నిజమైన బీసీ లు నష్టపోతారని చెప్పారు. 10 శాతం ఈబీసీ రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం జరగదని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల వల్ల ఎంఐఎం పార్టీ కే లబ్ధి అని అన్నారు. బీసీ వర్గాల్లోని వాస్తవ గణాంకాలను తక్కువచేసి, ఇతర వర్గాలను బీసీ జాబితాలో చేర్చే కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రమాదకరమైన చర్య అని చెప్పారు. ఇటువంటి చర్యల ద్వారా బీసీల మధ్య సామాజిక విభేదాలు కలిగించే అవకాశం ఉందని, బీజేపీ పార్టీగా దీన్ని సహించబోదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పరిమితిని 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం కేవలం ఓట్ల కోసమే హద్దులు దాటి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ వాడుక భాషలో ప్రేమ చూపిస్తూ, ధృతరాష్ట్రుని కౌగిలికి మాదిరిగా ఉంటోందని పేర్కొన్నారు. వారి సమస్యలపై అసలైన పరిష్కారాలు చూపించకుండా, మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, సన్నె ఉదయ ప్రతాప్, తాంద్ర వినోద్ రావు, నున్న రవికుమార్, నంబూరి రామ లింగేశ్వర్ రావు, విజయ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం బ్యూరో, 26 జూలై (కెరటం న్యూస్):** ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యల పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి శనివారం నగరంలో పర్యటించి కొనసాగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఖానాపురంలోని నూతనంగా నిర్మిస్తున్న యు.పి.హెచ్.సి. భవన పనులు, బైపాస్ రోడ్, ఖానాపురం ప్రధాన రహదారి లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యుజిడి) పనులు, సర్దార్ పటేల్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అథ్లెటిక్ కోర్టు, ఇండోర్ స్టేడియం పనులు, ఇల్లందు క్రాస్ రోడ్ లో ఫుట్ పాత్ పనులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం నగరం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచేలాగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద మురుగు నీటి కాల్వ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా వసతుల పనులను నాణ్యతతో ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. స్టేడియాల ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## టియుడబ్ల్యూజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నర్వనేని



**ఖమ్మం టౌన్, 26 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా -నర్వనేని వెంకట్రావు ఎన్నికయ్యారు. నర్వనేని ఎంపికను రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. విరాహత్ అలీ, కె. రాంనారాయణ లు ప్రకటించారు. జర్నలిస్టు జీవిత ప్రారంభం నుండి వెంకట్రావు అప్పటి ఏపియుడబ్ల్యూజె నుంచి -ఇప్పటి టియుడబ్ల్యూజె (ఐజెయు) వరకు యూనియన్లో కొనసాగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేసిన వెంకట్రావు ఆ తర్వాత అవశేష ఖమ్మం జిల్లాకు అధ్యక్షులుగా పనిచేశారు. ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకునిగా పని చేసిన నర్వనేని ని రాష్ట్ర కౌన్సిల్కు ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం ప్రకటించారు. ఈసందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ యూనియన్ పురోభివృద్ధి కోసం, జర్నలిస్టు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

## ఇన్ఫోసిస్ సర్టిఫికేషన్స్ లో యస్.బీ. ఐ.టి కి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం



**ఖమ్మం ఎడ్యుకేషన్, 26 జూలై (కెరటం న్యూస్):** సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ కంపెనితో యస్బిఐటి కళాశాలకు ఉన్న అవగాహన ఒప్పందంలో భాగంగా యస్బిఐటి విద్యార్థులకు అందించిన స్ప్రింగ్ బోర్డ్ ఆన్ లైన్ ప్లాటుఫారం లో తమ కళాశాలలో నూతనంగా మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందిన జంపాల సింధు అత్యధిక సర్టిఫికెట్స్ పొంది జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ విద్య మొదలు కాకమునుపే అడ్మిషన్ పొందిన నాటి నుంచే ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ ద్వారా కోడింగ్ క్లాస్ ల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తద్వారా ఈ కౌన్సిలింగ్ సమయంలో విద్యార్థులు కాలాన్ని వృథా చేయకుండా ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించాలనదే సద్వినియోగించుకోవాలని తమ ఉదేశ్యం అని తెలిపారు. ఇన్ఫోసిస్ సంస్థ తో గత సంవత్సరం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న నాటి నుండి స్ప్రింగ్ బోర్డ్ ద్వారా అనేక ఇంటర్న్షిప్ లు, హ్యాకాథన్ లు, సర్టిఫికేషన్స్ మరియు ఇండస్ట్రియల్ విజిట్స్ చేశామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి.ధాత్రి తెలిపారు. తరగతి గదులలో నే కాకుండా ఇంటి వద్ద నుండి కూడా విద్యను అందించేందుకు అనేక రకాల ఆన్లైన్ ప్లాటుఫారం లను తెచ్చామని, ఐ. బీ. ఏం స్కిల్స్ బిల్డ్ కోడ్ తంత్ర, టాస్క్ మరియు ఐ. సీ .టీ. అకాడమీ వంటి జాతీయ స్థాయి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. ఈ సంవత్సరం నుండి ప్రముఖ విప్రో కంపెనీచే గుర్తింపు పొందిన కళాశాలలో యస్బిఐటి ఉండటం గర్వ కారణమని, దీని లో భాగంగా కళాశాల సిబ్బందికి కంపెనీలో ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుంది తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా తమ కళాశాల ఈ విద్యా సంవత్సరంలో 445 పై చిలుకు ప్లేస్మెంట్ అందుకోగలిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నెలలో జాతీయ స్థాయిలో అత్యధికంగా 148 సర్టిఫికేషన్స్ పూర్తి చేసి తమ విద్యార్థిని జంపాల సింధు రెండవ స్థానంలో నిలవడం కేవలం తమ కళాశాలకే కాకుండా, ఖమ్మం జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.రాజ్ కుమార్ తెలిపారు. కాలం అన్నింటికన్నా విలువైనదని కనుక ఉన్న సమయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ సంధర్భంగా కళాశాలలో అడ్మిషన్ పొందిన జంపాల సింధు ను కళాశాల యాజమాన్యం సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, వివిధ విభాగపు అధిపతులు డా. సుప్రియా మీనన్, డా. కె. స్ఫూర్తి, డా. అమిత్ బిందాజ్ , డా.చరణ్ సింగ్, డా. పద్మావతి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

